సాయంత్రం ఆరు గంటలు అయింది.

కోఠీ సెంటర్లో అది ఒక షాపు.

అందులో అద్దాల అల్మైరాలో నేను దర్జాగా కూర్చున్నాను. నా పక్కనే నా బంధువులు నలగని పేపర్‌లో నీట్‌గా కూర్చుని వున్నారు.

నేను వచ్చేపోయే మనుష్యులను వింతగా కుతూహలంగా గమనిస్తున్నాను.

మా షాపు యజమాని వచ్చేపోయే కష్టమర్స్‌తో చాలా బిజీగా వున్నాడు. ఆయన పొద్దున్నే ఆరు గంటలకల్లా వచ్చి షాపు తెరిచి దేవుడికి దణ్ణంపెట్టి కూర్చుంటాడు. కుర్రాడిచేత కాఫీ, టిఫిన్ తెప్పించుకుని తింటాడు. కిళ్ళీ నముల్తూ వచ్చేపోయే వాళ్ళతో బాతాఖానీ వేస్తాడు. నేను ఈ షాపులోకి వచ్చి 20 రోజులు అయింది. మా యజమానిది చాలా పెద్ద షాప్. రకరకాల ఫ్యాషన్ సామాన్లు వుంటయ్.

అదేమిటో లిప్‌స్టిక్కట. అది మటుకు గౌన్లు వేసుకున్న తెల్ల అమ్మాయిలు తెగ కొనుక్కెళ్తుంటారు.

సహజమైన అందం వుండాలిగాని ఈ రంగులు పూసుకున్నంత మాత్రాన అందం వస్తుందా!

నిజంగా ఈ మనుష్యుల్ని పూరికే పొగిడేస్తారుకాని వీళ్ళంత తెలివి తక్కువ వాళ్ళు ఇంకోళ్ళుండరు. లేకపోతే బోలెడు డబ్బులుపోసి నెయిల్ పాలిష్‌లు, పౌడర్లు, స్నోలు, సెంట్లు ఎందుకొంటారు?

ఒక్కొక్కసారి నన్ను నేను తల్చుకుని గర్వపడ్తున్నాను. గుడిసెల్లో వుండే బీద వాళ్ళ దగ్గర్నుంచి మేడల్లో నివసించే ధనవంతులక్కూడా ఇప్పుడు తన అవసరం కల్గుతున్నది. మా జాతిని తల్చుకుంటేనే నా మనసు గర్వంతో పొంగిపోతుంది.

మా యజమానిది పెద్ద షాపు అవడంతో వచ్చి ఇన్నిరోజులైనా నామీద ఇంకా ఎవరి దృష్టి పడలేదు. అందులో నేను ఒక మూలగా కూర్చున్నానయ్యే.

జనాన్ని వినోదంగా తిలకిస్తున్నా నన్ను మాచేగాని గుండెలు పీచు పీచు మంటున్నయ్.

ఏ క్షణంలో ఎవరొచ్చి నన్ను కొనుక్కెళ్తారో!

నిజం చెప్పాలంటే నాకీ షాపులో జీవితమే బాగుంది.

షాపులోంచి బైటకెళ్ళిం తర్వాత ఏముంది?

ఎవరో ఒకరు కొనుక్కెళ్ళి నన్ను నానా చిత్రహింసలు పెడ్తారు.

ఏరోజుకారోజు భయం. షాపులో కెవరన్నా వస్తే భయం.

నేనున్న అల్మైరా వైపు చూస్తే భయం.

సబ్బు అన్న మాట విన్పిస్తే భయం.

ఒక్కోసారి నామీద నాకే చిరాకేస్తుంది.

ఇప్పుడెవరూ కొనకపోయినా స్టాకండని చివరికి మా యజమానే తనింటికి తీసుకెళ్తాడు.

ఇలా భయపడ్తూ ఎన్నాళ్ళు జీవించడం?

భూమ్మీద పడ్డం తర్వాత గిట్టకమానం. అయినా ఏదో స్వార్థం. ప్రాణంమీది మమకారం. తీపి- జీవితంలో సుఖపడాలనే వెర్రి భ్రమకాని చివరికి ఎవరి చేతుల్లోనైనా చావాల్సినదాన్నేకదా! మరెందుకీ తాపత్రయం?

ఆలోచనలో కొట్టుకుపోతున్న నేను ఇంతలో ఎవరో పెద్దగా నవ్వడంతో త్రుళ్ళిపడి అద్దాల అల్మైరాలోంచి

సుస్మిత రమణమూర్తి




చూశాను. ఎవరో నల్లగా లావుగా వున్న పెదమనిషి మా యజమానితో మాట్లాడ్తున్నాడు. ఏమేమిటో కొంటున్నాడు. మా యజమాని విప్పారిన మొహంతో ఆయన అడిగిన ప్రతిదానికి చిత్తం చిత్తం అంటూ వినయంతో ముందుకు వంగిపోతున్నాడు.

ఇటువంటి సమయాల్లో మా యజమానిని చూస్తే నాకు భలే అసహ్యమేస్తుంది.

ఇంత హీనంగా బ్రతక్కపోతేనేం అన్పించింది.

ఇంతలో ఆ పెద్దమనిషి దృష్టి నేనున్న అల్మైరాపై పడింది.

నా ప్రాణాలు పైనే పోయాయ్.

షాపునంతటిని దాదాపు కొనేశాడు.

అమ్మో! నావైపు ఎలా చూస్తున్నాడో!

అయిపోయింది. దర్జాగా సుఖంగా బ్రతికిన బ్రతుకు ఈ పెద్దమనిషి చేతుల్లో సజీవంగా నాశనమైపోతున్నది. నా వైపు చూపించి మా యజమానితో ఏదో చెప్పాడు మా యజమాని "చిత్తం" అంటూ నేనున్న అల్మైరావైపు వచ్చాడు.

నా గుండెలు పీచుపీచు మంటున్నయ్.

దీనంగా మా యజమానివైపు చూశాను. మా యజమాని హృదయం పాషాణం అని అప్పుడే గ్రహించాను.

అల్మైరా తలుపులు తెరిచాడు.

గుండెను ఎంత నిబ్బరంగా వుంచుకుందామన్నా సాధ్యపడటం లేదు.

మా యజమాని నన్ను తన చేతుల్లోకి తీసుకున్నాడు. విలవిల్లాడిపోయాను. కింద నుంచి తప్పించుకో చూశాను. ఊహూ. మా యజమానిది ఉడుంపట్టు.

ఆ పెద్దమనిషి నన్ను తన సంచీలో వేసుకుని నా మూల్యం చెల్లించాడు.

మౌనంగా నిట్టూర్చడం తప్ప ఏం చేయలేకపోయాను.

ఇంక ఎంత? బ్రతికితే 10 రోజులు.

ఇంతకంటె ఎక్కువ రోజులు బ్రతకను అనుకున్నాను పరి క్తిగా.

ఆ మనిషి నన్ను తనింటికి తీసుకెళ్ళాడు.

అప్పుడు. కొత్త సినిమా రిలీజైన రోజున వున్నంత హడావుడిగా వుందా ఇల్లు. ఇంట్లో చాలా మంది వున్నారు.

అయితే ఐదు రోజులు కూడా బ్రతకను కామోలు అనుకున్నాను ఉస్సురని నిట్టూరుస్తూ.

ఆయన ప్రస్తుతం నాకు యజమాని అయ్యాడు. ఆయన నన్ను తీసుకెళ్ళి వంటింట్లో వున్నది భార్య కామోలు-ఆవిడ చేతిలో పెట్టి

"పిల్లల్ని జాగ్రత్తగా వాడమను" అని హెచ్చరించాడు.

ఆవిడ చాలా అణకువ కల్గిన ఇల్లాలిలా వుంది.

తలొంచుకుని మెల్లగా "అలాగే" అంది.

ఆవిడ నన్ను తీసుకెళ్ళి బాత్‌రూమ్ కామోలు అందులో ఒక పెట్టెలో పెట్టి బంధించింది.

గిలగిల్లాడిపోయాను.

అద్దాల అల్మైరాలో దర్జాగా కాలక్షేపం చేసిన నాకు ఈ బాత్‌రూమ్ అందులో వున్న పెట్టెలో గాలి రాకుండా బంధించబడటంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాను.

ఏం చేస్తాను?

ఖర్మ అని సరిపెట్టుకున్నాను.

.... ....

మర్నాడు ప్రొద్దున ఏడు గంటలు అయింది. ఎవరొచ్చి అరగదీస్తారోనని ప్రాణాలు ఒక్క బిక్కుమంటున్నయ్.

7½ గంటలకు మా యజమాని పెద్ద కొడుకు కాబోలు వచ్చాడు. చూడటానికే చాలా క్రూరంగా వున్నాడు.

నన్ను సాంతం బ్రతకనిస్తాడా అనుకున్నాను.

స్నానంచేస్తూ పెట్టెలోంచి నన్ను తీశాడు.

నాపైన కప్పబడున్న కాగితాన్ని విప్పదీశాడు.

నామీద కాసిని నీళ్ళు చల్లాడు.

జడిసిపోయాను.

మొట్టమొదటిసారిగా నా మీద నీళ్ళు పడటంతో నా ఒళ్ళు జివ్వుమంది.

దాంతో అతని చేతుల్లోంచి ఎగిరి క్రింద పడిపోయాను.

"పాడు సబ్బు" అని గొణుక్కుని మళ్ళీ నన్ను లేవదీసి తన ఒంటికి అరగదీసుకోడం మొదలెట్టాడు.

నా కొళ్ళు మండింది.

పాడుసబ్బు అన్నవాడు మళ్ళీ దాంతోనే రుద్దుకోడం ఎందుకు? పైకి అతన్నే మొహాన అడిగేద్దా మనుకున్నాను.

కాని....

నాకా శక్తి ఏది? భగవంతుడు నాక్కూడా మాటల్ని ప్రసాదిస్తే ఈ నీతి లేని మనుష్యుల్ని నాలుగూ అడిగేదాన్ని. మనస్సు వికలమైంది.

అతను నన్ను అరగదీసి అరగంట తర్వాత బైటకు వెళ్ళిపోయాడు.

అమ్మయ్య అని నిట్టూర్చాను.

ఇంతలో పెద్ద కోడలు కామోలు వచ్చింది.

ఇక ఈవిడెన్ని హింసలు పెడుతుందో అనుకున్నాను భయంగా. కాని ఈవిడ చాలా మంచిదిలా వుంది.

నా వైపు ఒకసారి చూసి లోపలకెళ్ళి సున్నిపిండి, పసుపు తెచ్చుకుని దాంతో స్నానం చేసింది.

ఆవిడ సహృదయతకు మనస్సులోనే జోహార్లర్పించుకున్నాను.

ఆవిడ వెళ్ళిన అరగంటకు మా యజమాని ఆఖరి కూతురు కామోలు కూని రాగాలు తీస్తూ కాళ్ళకు చెప్పు లేసుకుని టవల్ భుజంమీద వేసుకుని వచ్చింది.

ధబాలున పెద్దచప్పుడుతో బ్రాత్రూం తలుపులు వేసింది.

చాలా అదిరగండం పిల్లఅనుకున్నాను.

స్నానంచేస్తూ నురుగువచ్చేటట్లు సన్ను అంగిత్రిసింది.

ఓ గంట అయినా స్నానం పూర్తి కాలేదు.

బైటనుంచి వాళ్ళమ్మ పిల్చింది.

"ఎంత సేపే స్నానం చేయడం? త్వరగా కానిచ్చి రా. కాలేజి టైమవుతున్నది."

ఈ అమ్మాయి బాత్రూంలోనుంచే గట్టిగా జవాబిచ్చింది.

"మా కాలేజిలో నా ఫ్రెండ్ ఛలే తెల్లగా వుంటుంది. నేను కూడా తెల్లగా వుండొద్దు మరి."

అంటూ తన ఒంటికి బరబర మని రుద్దు సాగింది.

ఆ అమ్మాయి అమాయకత్వాని కి


# అఖిల భారత పాప్యులారిటీ పోటీ

46 మొత్తముగల నమూనా. ఎంట్రీ ఫీజులేదు—మీరు బహుమతి గెలుపొందగలరు

| | | | |
|---|---|---|---|
| 10 | 15 | 8 | 13 |
| 19 | 4 | 17 | 6 |
| 12 | 11 | 14 | 9 |
| 5 | 16 | 7 | 18 |

మొదటి బహుమతి: ఒక వెస్పా స్కూటర్ లేక ఆల్విన్ రిఫ్రిజరేటరు. లేక రు. 3000/ లకు విలువ కలిగిన 200 చ.గ. ప్లాటు.

రెండవ బహుమతి: ఒక టేపు రికార్డరు లేక ఆటోమాటిక్ కెమెరా, లేక రు. 1500/ విలువ కలిగిన 100 చ.గ. ప్లాటు.

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

మూడవ బహుమతి: (200) యాషికా జపాను మోడల్ పోర్టబుల్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టరు. ధర: రు. 270/-లో సగం ధర. ప్రతి కుటుంబమునకు బహుమతి.

మీరు చెయ్యవలసినది?

5 (అయిదు) నుంచి 20 (ఇరవై) వరకుగల అంకెలను పై ఖాళీ గడులలో నిలువుగా, అడ్డముగా, అయి మూలగా ఎటు కూడినా మొత్తం 50 (యాభై) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించి పూరించవలయును. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి.

ఆఖరి పోస్టింగ్ తేదీ : 22-6-74 ఫలితం తేది : 26-6-74

పోటీకి నిబంధనలు : (1) ప్రమోటర్ల తీర్మానము న్యాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయంలో ఇది ఒక ముఖ్యమైన షరతు. (2) ఎంట్రీలయొక్క సక్రమమును అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. (3) మొదటి బహుమతి: (1) అఫిషియల్ సొల్యూషన్‌తో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (4) రెండవ బహుమతి (1) ఏ మూడు అక్షరములు సమానంగా వున్నదానికి ఇవ్వబడును. (5) మూడవ బహుమతి: (200) మా అఫిషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా, సంఖ్యతోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (6) గెలుపొందినవారు పదరు బహుమతులు పొందుటకు పోస్టేజీ, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించవలసిందిగా పోస్టు ద్వారా తెలియపర్చబడును. (7) ఫలితముల కొరకు 45 పైసల స్టాంపులు పంపాలి. (8) ఏ విజేతకు నగదు బహుమతి ఇవ్వబడదు. (9) కటింగ్ లేక నిబంధనల కాపీని భవిష్యత్తులో ఉపయోగార్థం ఉంచుకోండి. (10) ఈ పోటీకి ఎంట్రీఫీజు లేదు. అయితే మూడు నాలుగు వరకులకు లోబడి మూడు మరియు నాలుగు బహుమతులు ఇవ్వబడును.

**MAYUR AGENCY (AJW-50) ALIGARH-19**

నవ్వాలో ఏడ్వాలో తెలీలేదు నాకు.

ఒక్క రోజులో తెల్లబడమంటే ఎలా తెల్లబడ్డాను!

అయినా పుట్టుక నుంచి తెలుపు రావాలి కానీ ఇలా నా లాంటి వాళ్ళ ప్రాణాలు తీస్తే వస్తుందా!

కాలేజీలో చదివే అమ్మాయికి ఆ పాటి తెలివి కూడా లేదు. బైటనుంచి వాళ్ళమ్మ సాధించడంతో ఇంకో అరగంటకు అయిష్టంగానే బైటకు నడిచింది.

నా ఒళ్ళు హూనమైంది.

ప్రస్తుతానికి "హమ్మయ్య" అనుకున్నాను.

ఇంతలో ఒక కుర్రాడు దూసుకుంటూ వచ్చాడు బాత్రూంలోకి. ఇక ఈ అబ్బాయి మిగిలిన కాస్త ఊపిరి తీసేస్తాడు కామోలు అని హడలిపోయాను.

ఏదో ఇంగ్లీషుపాట పాడుతూ రుద్దటం మొదలెట్టాడు.

అప్పటికి నాలుగైదుసార్లు జారి క్రిందకు పడ్డాను.

కిశ్క్ర్ర చేశాడు. దాంతో కిమ్మనకుండా ఊరుకున్నాను.

ఇప్పటి కుర్రకారుకు బొత్తిగా ఆలోచనా జ్ఞానం లేకుండా పోతున్నది.

లేకపోతే ఒంటికి మంచిదైన సున్నిపిండి వాడక వెర్రి నాగరికత విస్తృతంగా పెరిగిపోయి ఫ్యాషన్లు అంటూ ఆడంబరాలకు ఎగబడుతున్నారు.

రుద్దిరుద్ది నన్ను బకెట్‌లోనే పారేసి పోయాడు నిర్లక్ష్యంగా. ఇంతలో అటుగా పనిమీద వచ్చిన పెద్దకోడలు నన్ను చూసి బాత్రూం గోడమీదపెట్టి వెళ్లింది.

మరోసారి ఆవిడకు నా కృతజ్ఞతలు తెల్పుకున్నాను మనస్సులోనే.

ఆరు రోజులు గడిచాయ్.

ఇప్పుడు నా అవతారం చూస్తుంటే నాకే ఏడుపొస్తున్నది.

ఎలాంటి బ్రతుకు ఎలా ముగుస్తున్నది?

ఆ షాపులో వున్న నెలరోజుల దర్జా ఏమైంది?

మళ్ళీ ఆ రోజులు రమ్మంటే వస్తాయా!

అద్దాలలో ముద్దుగా పెరిగిన ఈ శరీరం ఈ మూల ఈ బాత్రూంలో క్రుంగి కృశించి పోయి పరిసమాప్తమవబోతున్నది.

నాలోని సంక్షోభాన్ని, వేదనని ఎవరర్థం చేసుకుంటారు?

ఎంత లావుగా ఎలా నవనవలాడుతుండే దాన్ని!

ఇప్పుడు పీనుగనై కళ్ళల్లో ప్రాణాలుంచుకుని చావుకోసం నిరీక్షిస్తున్నాను.

మనసు మౌనంగా రోదిస్తున్నది.

గుండె ఆవేదనతో ఎగిసి పెగిసి పడుతున్నది.

భగవాన్! నాకు మాట్లాడే శక్తిని ఎందుకు ప్రసాదించలేకపోయావ్?

అసలు నన్ను ఎందుకు సృష్టించావ్?

కేవలం మానవుల నాగరికత కోసం ఫ్యాషన్ల కోసం మమ్మల్ని సృష్టించావా!

ఈ మానవులకు హృదయం అనేది లేదు. వీళ్ళ మనసులు రాయిల్లాంటివి.

వాళ్ళ స్వార్థం కోసం, సుఖం కోసం, భోగం కోసం ఎంతటిదానికైనా తెగిస్తారు.

ఛీ! ఛీ! ఇల్లాటి బ్రతుకు బ్రతికితేనేం.

నిస్సహాయంగా నిట్టూర్చాను.

మా యజమాని ఆఖరి కూతురు కొన ప్రాణంతో వున్న నన్ను తన అరచేతుల్లోకి తీసుకుంది.

★

